# ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది





జాతీయ తెలుగు దినపత్రిక

**ప్రజాజ్యోతి**

ప్రతి అక్షరం ప్రజల కోసం

**నల్లగొండ**

**సూర్యాపేట - యాదాద్రి భువనగిరి**

శుక్రవారం 4 జూలై 2025 పేజీలు : 10

### సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాకే

# స్థానిక ఎన్నికలు పెట్టండి



మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కోరారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్కను తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్న గ్రామ సర్పంచుల బిల్లులు మాత్రం చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

### ప్రాథమిక వైద్య ఆరోగ్య

# కేంద్రంలో తనిఖీ



**సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలి**

**సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

### కాంగ్రెస్ సర్కార్, మంత్రులపై

# మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్

నల్లగొండ జిల్లా చండూర్ లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ప్రేస్ మీట్. పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు పాల్వాయి స్రవంతి, రెగట్టే మల్లికార్జున రెడ్డి, మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, తదితరులు. జగదీష్ రెడ్డి కామెంట్స్? కాంగ్రెస్ పాలన్లో ఒక్క రూపాయి అభివృద్ధి లేదు. కానీ వందలాది కేసులు పెడుతున్నారు. పోలీస్ శాఖ మాత్రమే పని చేస్తుంది.అనేక అక్రమ కేసులు పెడుతుంది. చండూర్ మున్సిపల్ చైర్మన్ ఇల్లు చిన్న కారణం తో కూల్చి వేశారు. ఇలా కేసులు పెట్టి భయపెట్టి ఓట్లు వేయించుకుందాం అనుకుంటున్నారు. కొత్త పనులు లేవు. జిల్లా మంత్రులు చేసింది ఏమి లేదు. బియర్ఎస్ పనులకే కొత్తగా బోర్డులు పెట్టుకుంటున్నారు.



# గురు పౌర్ణమి వేడుకల కరపత్రం ఆవిష్కరణ...





**కోదాడ రూరల్ జూలై 3 (ప్రజా జ్యోతి** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయిబాబా దేవాలయంలో ఈనెల 10వ తేదీన నిర్వహించే గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి వేడుకలు దేవాలయంలో అంగరంగ వైభవంగా 9, 10 వ తేదీలు రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ ఉదయం ఐదు గంటలకు కాగడ హారతి, 5:30 నుండి 6:30 వరకు గంటలకి అలంకార దర్శనం, 11 గంటలకు గురుపూజ కార్యక్రమం, 12 గంటలకు మధ్యాహ్నం హారతి, 12 గంటల 30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి , ఏడు గంటలకి పల్లకి సేవ, ఎనిమిది గంటలకి శేష హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. దాతలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నర్రా వెంకటేశ్వరరావు, రామచంద్రరావు, ఏదులాపురం శ్రీనివాసరావు, శరబయ్య, కోళ్లూరి రామారావు, శేషు, సుబ్బారావు,ప్రగడ వెంకటేశ్వరరావు, బట్టు కోటేశ్వరరావు, పూర్ణ, నారాయణరావు, ఈదర వెంకటేశ్వరరావు, శ్రీను, బాలయ్య, అర్చకులు సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

: ఎమ్మెల్యే వేముల వీరేశం

అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

చిట్యాల మండలంను మాదకద్రవ్యాల రహిత మండలంగా తీర్చిదిద్దాలి

మండలంలో అన్ని చెరువులను నింపాలి



**చిట్యాల జూలై 03(ప్రజా జ్యోతి)బీ** ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధిపై ఆయా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు వారి శాఖల పరంగా చేస్తున్న కార్యక్రమాలను,ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు పై, అలాగే చేయాల్సిన పనులకి కావలసిన నిధులు వంటి వాటిపై వివరించారు.రివ్యూ లో భాగంగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ మండలంలోని చెరువులను ఎలా నింపుతారని అడిగిన ప్రశ్నకు ఇరిగేషన్ అధికారులుపిల్లాయి పల్లి కాలువ ద్వారా 25 చెరువులను,ధర్మారెడ్డి కాల్వ ద్వారా ఏడు చెరువులను ఉదయ సముద్రం ద్వారా 11 చెరువులను నింపడం జరిగింది అని తెలిపారు.మండలంలోని మిగతా చెరువులు నింపడానికి కావలసిన మార్గాలను చూడాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ అధికారులు వారు పనిచేస్తున్న ప్రాంతం పై అక్కడి సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.నామ మాత్రంగా పనిచేస్తూ పోతే శాఖల మీద పట్టు కోల్పోతారు ప్రజలకి సేవ చేయలేక పోతారని అన్నారు.వర్షాకాలం వస్తుంది కాబట్టి రోడ్లు మరమ్మతులు చేయాలంటే అక్కడి పరిస్థితి పై అవగాహన ఉండాలన్నారు.విద్య,వైద్యం,వ్యవసాయ శాఖల అధికారులు నిక్కచ్చిగా పనిచేయాలని అన్నారు.వర్షాభావ పరిస్థితుల్లో ఆరోగ్యశాఖ తో అనుసంధానం చేసుకుంటూ పంచాయతీ సెక్రెటరీ లు పాలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ అధికారులు అగ్రికల్చర్ శాఖతో సమన్వయంతో చిరుధాన్యాలు, ఆర్గానిక్ పంటల వైపు రైతులు దృష్టిసారించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రైతులు పంటలకు రసాయనాలు ఎక్కువగా వాడకుండా కృత్రిమ ఎరువులు వాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో త్వరగా నిర్మాణం ప్రారంభించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఇల్లు ప్రారంభించక పోతే మంజూరైన ఇల్లు క్యాన్సిల్ అవుతుందని లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామం పంచాయతీలు ఉత్తమ అవార్డులు అందుకున్నాయని ప్రస్తుతం కూడా గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్య, వైద్య శాఖల అధికారులు సమన్వయంతో పనితీరు మెరుగుపర్చుకోవాలని అన్నారు. రాజకీయమైన, ఉద్యోగమైన నిత్య విద్యార్థిగా ఉన్నప్పుడే పనితీరు మెరుగుపడుతుందన్నారు. పనిచేస్తున్న ప్రాంతంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాలు ప్రజలకి అందేలా కృషి చేయాలన్నారు.ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, సన్నబియ్యం వంటి పథకాలను అందజేస్తున్నాం. అవి పూర్తి స్థాయిలో అమలు అవ్వాలంటే ప్రభుత్వం ఉద్యోగులు సమన్వయం చేసుకుని పనిచేసినప్పుడే అది సాధ్యమవుతుందని తెలిపారు. మరొక సారి ప్రతి శాఖల మీద పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2047 వరకు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మొదటి స్థానంలో ఉంచాలనేది సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమని అన్నారు. ప్రభుత్వాలు మారుతుంటాయి కానీ ఉద్యోగులు ఎప్పటికప్పుడు వారు పనిచేస్తున్న ప్రాంతాలపై సమీక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి,ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి,ఎమ్మార్వో జి కృష్ణ నాయక్,సిఐ కెట్యుగూరి నాగరాజు, ఎస్సై మామిడి రవికుమార్,వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,ఎంపీఓ సత్యనారాయణ,పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి,విద్యుత్ శాఖ ఏఈ రవీందర్,ఏపీవో శ్రీలత,సిడిపిఓ లావణ్య, సూపర్వైజర్ సునీత,నాయకులు కాటం వెంకన్న,గుడిపాటి లక్ష్మీనరసింహ,జడల చిన్న మల్లయ్య, దుబ్బాక రజినీకాంత్ రెడ్డి, చెరుకుపల్లి శ్రీశైలం తదితరుల పాల్గొన్నారు.ల


## ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే

కోదాడ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు రెవ వి. యేసయ్య



**కోదాడ టౌన్,జూలై 3 (ప్రజా జ్యోతి ):** స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ కోదాడ నియోజకవర్గ ప్రెసిడెంట్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ యేసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ క్రైస్తవ సువార్త నిమిత్తం యేసు ప్రభువు శిష్యులలో ఒకడైన తోమా మన దక్షిణ భారతదేశానికి క్రీస్తుశకం 52వ సంవత్సరంలో విచ్చేసి కేరళ తమిళనాడు ఇతర రాష్ట్రాల్లో అనేకమంది సత్య సువార్తను బోధించి రోగులను బాగు చేసి దేశమంతా సువార్తను ప్రకటించాడు. మొదటి శతబ్దం 72లో హత సాక్షి అయిన ఇండియన్ క్రిస్టియన్ డే గా జరుపుకుంటున్నారు. యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ కోఆర్డినేటర్ రెవ సుందర్ రావు, కోదాడ నియోజకవర్గ సెక్రెటరీ రెవ. రాజేష్, కోదాడ పట్టణ ప్రెసిడెంట్ రేవ ప్రభుదాస్, అనంతగిరి మండల ప్రెసిడెంట్ రేవ. దానియల్, అసోసియేషన్ మెంబర్స్ రేవ. సామ్యేల్, రేవ నెహెమ్యా, యువరాజ్, బాబు మోజస్ ఇస్మాయిల్, కిరణ్, సరిత, పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన సదస్సు




**గరిడేపల్లి,జూలై 03(ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఎకౌంట్ తీసుకోవాలని రాయిని గూడెం బ్రాంచి బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ ప్రేమ్ కుమార్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని రేగుల గడ్డ గ్రామంలో హుజుర్ నగర్ కౌన్సిలర్ పల్లి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో జన సురక్ష ప్రోగ్రాం లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా మేనేజర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతాలు తీసుకోవాలని, అదే విధంగా ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి,అటల్ పెన్షన్ యోజన లాంటి ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని ఏదైనా ప్రమాదం జరిగితే వీటితో వచ్చే ప్రమాద భీమా తో కుటుంబ సభ్యులకు ఆర్థికంగా మంచిగా ఉండొచ్చని అన్నారు.అంతే కాకుండా ఆడ పిల్లల కోసం ప్రత్యేకంగా ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకం కొరకు కనీసం నెలకు 1000 రూపాయలు కట్టినట్లయితే ఆయా డబ్బు తన పై చదువులకు,వివాహ ఖర్చులకు సైతం ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సాయి బాబా,ఫీల్డ్ అసిస్టెంట్ నర్సయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సి ఓ గా బి సి అధికారిని నియమించాలి

రాష్ట్ర బీసీ గురుకులాల సెక్రటరీకి వినతి



**మిర్యాలగూడ, జూలై 03,(ప్రజాజ్యోతి):** నల్గొండ జిల్లా బీసీ గురుకులాల ఆర్ సి ఓ గా బీసీ అధికారిని నియమించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకులాల సెక్రెటరీ బడుగుల సైదులు కి బీసీ విద్యార్థి,యువజనసంఘాల ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్,బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ లు మాట్లాడుతూ ప్రస్తుత ఆర్సిఓ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఆఫీసుకు రాకుండా సామాన్య ప్రజలు ఆఫీసుకు వస్తే కలవకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా బీసీ గురుకుల రెగ్యులర్ ఉద్యోగాలలో రోస్టర్ పద్ధతిని పాటించకుండా బీసీ అభ్యర్థులకు దక్కాల్సిన వాటా దక్కకుండా అన్యాయం జరిగిందని సెక్రటరీదృష్టికి తీసుకెళ్లామన్నారు. తక్షణమే అక్రమంగా రిజర్వేషన్ కు మించి నియమించబడ్డ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులనుతొలగించాలని, బీసీ అభ్యర్థులకు న్యాయం చేయాలని సెక్రటరీ ని కోరామన్నారు. తక్షణమే నల్గొండ జిల్లా ఆర్ సి ఓ ని తొలగించి కొత్త ఆర్ సి ఓ గా బీసీ అధికారినినియమించాలని సెక్రటరీ ని కోరామని, అందుకు సెక్రటరీ స్పందించి న్యాయం చేస్తానని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిల్ల సతీష్, చిలకల మురళి, చిమట రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి



**హుజూర్ నగర్, జులై 3 (ప్రజా జ్యోతి):** గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేల రూపాయల నుండి 6 వేల రూపాయలకు పెంచాలని హుజూర్ నగర్ పట్టణ వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి, జిల్లా కమిటీ పిలుపు మేరకు గురువారం పట్టణ వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుల ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ఆర్డిఓ ఆఫీసులో డీఏవో కి మెమొరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో 5శాతం రిజర్వేషన్ ప్రకారం అర్హులైన వికలాంగులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఇందిరాల పిచ్చయ్య, బి. పుల్లయ్య, ఎం. శ్రీను, రూపారాని, నరసింహారావు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలి

సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జూలై 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, పీఏ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఏ ఎన్ సి రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి, మాత, శిశుమరణాల రిజిస్టర్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. తగినన్ని మందులు స్టాక్ ఉన్నాయా....? అలాగే సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా రాబోయే 3 నెలలు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆమె చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ పీఏ పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతి పై తీసుకున్న చర్యలు, సంబంధిత వ్యక్తులకు జారీచేసిన నోటీసుల వివరాలు, తదితర వివరాలను తహసిల్దార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కింద వచ్చిన అన్ని దరఖాస్తులకు ముందుగా నోటీసులు జారీ చేయాలని, అన్ని వివరాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, నోటీసును సైతం పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులలు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీబాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి పాఠశాల పరిశుభ్రతను,వంట గదిని,టాయ్ లెట్లు, విద్యార్థుల చదువు, భోజనం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

:దండు శ్రీను



**చిట్యాల జూలై03(ప్రజా జ్యోతి)**బీ వంద రోజుల ప్రణాళికలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ లోని మూడో వార్డులో మున్సిపల్ కమిషనర్ డి శ్రీను మొక్కలు నాటడం జరిగింది. వర్షాకాలం ప్రారంభమైనందున పట్టణ ప్రజలందరూ మొక్కలు విరివిగా నాటి పర్యావరణాన్ని కాపాడవలసిందిగా కమీషనర్ కోరినారు. ప్రతి ఇంటి నుండి వెలువడే తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించాల్సిందిగా కోరినారు. గృహ యజమానులు ఆస్తిపన్ను, షాపుల యజమానులు వ్యాపార లైసెన్స్ ఫీజులు, నల్ల బిల్లులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించవలసిందిగా కోరినారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరినారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్,చిట్యాల కెనరా బ్యాంక్ మేనేజర్ అసిస్టెంట్ మేనేజర్,మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు మహిళా ప్రిన్సిపాల్ ను నియమించాలి...!

ఎస్ఎఫ్ఐడివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు పిర్యాదు




**మిర్యాలగూడ రూరల్, జులై 03,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలం అనంతపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో మహిళ ప్రిన్సిపాల్ ని ఏర్పాటు చేయాలని కోరుతు గురువారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థినిలు ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు కావున మహిళా ప్రిన్సిపాల్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుందన్నారు గర్ల్స్ ఆశ్రమ పాఠశాలలో ఉన్న గుట్టను తొలగించడం వల్ల విద్యార్థినులకుఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ ఏర్పాటు అవుతుందన్నారు. తద్వారా విద్యార్థులు క్రీడలలో మంచి ప్రావీణ్యం సంపాదించడంతోపాటు, శారీరక దృఢత్వాన్ని పొందగలుగుతారన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీఏవో శ్రీనివాస్ శర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్, టౌన్ ఉపాధ్యక్షుడు అనిల్ అఖిల్,బన్నీ,మణి,తరుణ్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై ఓటర్ నమోదు, పలు అంశాలపై బిఎల్ వోలకు శిక్షణ



:నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ జే శ్రీనివాస్



**నిడమనూరు, జూలై 03(ప్రజాజ్యోతి):** బూత్ లెవల్ అధికారులకు నిడమనూరు ఆదర్శ పాఠశాలలో స్థానిక సంస్థల ఎన్నికలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. బూత్ లెవెల్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ జే శ్రీనివాస్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలపై ఓటర్ నమోదు వంటి అంశాలపై బూత్ లెవల్ అధికారులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలింగ్ బూత్ కు చెందిన ఓటరు జాబితాను కుణ్ణంగా పరిశీలించటం,పోలింగ్ బూత్ పరిధిలోని ప్రాంతాలను తరచూ సందర్శించాలి.అలాగే బూత్ పరిధిలోని పెద్దలతో, ప్రజాప్రతినిధులతో చర్చించి వారి సలహాలు, సూచనలు పాటించాలన్నారు.ఇదేవిధంగా ఓటరు జాబితాలోని చనిపోయిన , షిఫ్ట్ అయిన, డూప్లికేట్(డబుల్) ఓటర్లను ఎప్పటికప్పుడు గుర్తించాలి.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బి.ఎల్.వోలతో చర్చించి, ఓటరు జాబితా లో కావాల్సిన సవరణలు చేయాలి.పోస్ట్ ఆఫీస్ నుంచి వాపస్ వచ్చిన ఎపిక్ కార్డులను పంపిణీ చేయాలి.అదేవిధంగా ఈఆర్వో ,ఏ ఆర్వో తరపున ఓటర్ల నుంచి , ఓటరుగా నమోదు కోరే వ్యక్తుల నుంచి ఓటరు జాబితాలో నమోదు, అభ్యంతరాలు ,సవరణల కోసం ఫారం 6,6,7,8 లను దరఖాస్తు ఫారంలను స్వీకరించాలి .దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర పరిశీలన అనగా ఓటరు యొక్క ఇంటిని సందర్శించటం తగు విచారణకు తదుపరి ఈఆర్వో కు నివేదిక సమర్పించాలి.అదేవిధంగా డబుల్ ఓటర్లు గా నమోదు అయినట్లు భావింపబడే వ్యక్తుల గురించి సందేహ నివృత్తి కొరకు, చనిపోయిన, షిఫ్ట్ అయిన మరియు వలస పోయిన ఓటర్లను గుర్తించుటకు వారి ఇళ్ళను సందర్శించాలని సూచించారు.అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అధికారికంగా నియమించిన బూత్ లెవెల్ ఏజెంట్ (బి.ఎల్.వో) తో సమన్వయం చేసుకోవటం.పోలింగ్ బూత్ ఏరియా మ్యాప్ అనగా నజరీ నక్షాను రూపొందించాలి. చనిపోయిన మరియు షిఫ్ట్ అయిన ఓటర్లను గుర్తించటం. 18 సంవత్సరాలు వయస్సు దాటిన వారు ఎంత మంది ఉన్నారో అడిగి తెలుసుకోవాలి.అందరు ఓటరు జాబితాలో ఉన్నారా లేదో చూడాలి.వారి కుటుంబ సభ్యులు ఎవరైనా శాశ్వత వలస గాని, వేరే దేశానికి శాశ్వతంగా 4 వెళ్లినారా అని కనుక్కోండి.ఎవరైనా దివ్యాంగులు ఉన్నారా లేదా ఉంటే వివరాలు సేకరించాలన్నారు.సూచించారు.అదేవిధంగా డిల్లీలో ఏ శ్రీకాంత్ బిఎల్వో గా శిక్షణ పొందాడు.అతనికి నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ జే శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎన్నికల డిటి మాస్టర్ ట్రైనర్ లు బాలు, దేవేందర్ , పాపిరెడ్డి, మధు, ఆర్ ఐ లు రాజిరెడ్డి, ఆంజనేయులు, బిఎల్వోలు ,తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూలు వేగవంతం చేయాలి..!

పట్టణ వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలి

కమిషనర్ జి. శ్రీనివాస్



**మిర్యాలగూడ, జులై 03,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణ పరిధిలోని వ్యాపారస్తులు ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కోరారు. గురువారం మున్సిపల్ ఛాంబర్ లో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. పన్నులు వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగముగా ట్రేడ్ లైసెన్స్ లేని వాణిజ్య భవనము లకు ట్రేడ్ లైసెన్స్ లు ఇవ్వాలన్నారు. కాల పరిమితి ముగిసిన వారికి లైసెన్స్ లు రెన్యువల్ వెంటనే చేయాలన్నారు. ప్రాపర్టీ టాక్స్ వార్డుల వారీగా లిస్ట్ తీసి ఆయా వార్డు ఆఫీసర్స్, బిల్లు కలెక్టర్లు పన్ను వసూలు వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. రెవెన్యూ అధికారీ , రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పట్టణము లోని ప్రభుత్వ భవనాల ప్రాపర్టీ టాక్స్ బకాయి లిస్ట్ తీసి వారందరికీ నోటీస్ లు పంపాలని కమిషనర్ ఆదేశించారు.పట్టణ ప్రజలుప్రాపర్టీ టాక్స్, వాటర్ యూసేజ్ చార్జెస్ , ట్రేడ్ లైసెన్స్, అడ్వర్టైజ్మెంట్ పన్నులు సకాలము లో చెల్లించి, పట్టణ అభివృద్ధి పనులను తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ జీ. జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకట రమణ గారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్.సాంబయ్య, యం .ఏ. మాజిద్ ఖాన్, శంకర్, సంగీత్, ఎల్లయ్య వార్డు అధికారులు పాల్గొన్నారు.

## పొలంలో పనిచేస్తూ రైతు మృతి



**చిట్యాల జూలై 03(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన వడ్డేపల్లి సైదులు(40) మూర్చతో బురదలో పడి రైతు మరణించిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు గురువారం నాడు రోజూ వారి వ్యవసాయ పనిలో భాగంగా పొలం లో పని చేస్తుండగా ఆకస్మాత్తుగా మూర్ఛ వచి పొలం బూడద లో పడిపోవడంతో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఊపిరాడక అక్కడికక్కడే మరణించాడు. కాసేపటికి మృతుని భార్య అక్కడికి వచ్చి బుడదలో పడిపోయిన భర్తను చూసి ఇతరుల సహాయంతో బయటకు తీసుకువచ్చే లోపల ప్రాణం పోయిందని తెలిపారు.మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు ఎస్సై మామిడి రవికుమార్ కేసు నమోదు చేసి,శవ పంచనామా కొరకు మృతదేహాని నల్లగొండ గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపనయినది తెలిపారు.

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తల కేనా?



**నడిగూడెం ,జులై 3 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకేనా! అర్హులకు ఇచ్చేది ఏమైనా ఉందా? అని బిజెపి నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి రౌతు కళ్యాణ్ ప్రశ్నించారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గ్రామాల్లో నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తెలియకుండా ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ పంపుతున్నారని , ఇది ఎంతవరకు సబబని వారు విమర్శించారు. ఇప్పటికైనా అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని, లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మండల బిజెపి శాఖ అధ్యక్షులు వీరబాబు యాదవ్ , ప్రధాన కార్యదర్శి రౌతు కళ్యాణ్ తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ రైతుల పొలాలలో మట్టి నమూనాల సేకరణ.

-వ్యవసాయ శాఖ అధికారి బుంగరాజు



**మునగాల జులై 03 ప్రజా జ్యోతి):-** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే ప్రకృతి వ్యవసాయం పథకంలో భాగంగా ముకుందాపురం మరియు బరాకత్ గూడెం గ్రామాలలోని ఆసక్తి గల 125 మంది రైతుల పొలాల నుండి మట్టిన నమూనాలు సేకరించడం జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి బుంగరాజు తెలిపారు. ఈ రైతులకు ప్రకృతి వ్యవసాయం సాగు పద్ధతులు, మెళుకువలు గురించి కేవీకే గడ్డిపల్లిలో రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. రెండు సంవత్సరాల తర్వాత ఈ రైతులకు ప్రకృతి వ్యవసాయ సర్టిఫికెట్ కూడా ప్రభుత్వంచే ఇప్పించడం జరుగుతుంది.ఈ మట్టి నమూన సేకరణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు రేష్మ, నాగు, రమ్య, భవాని పాల్గొన్నారు

# కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) లక్ష్యాన్ని వారంలోపు పూర్తి చేయాలి

**సీ ఎం ఆర్ చెల్లింపులో నిర్లక్ష్యం చేయవద్దని, జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తే ఇబ్బంది ఉండదు**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్‌ల**

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై సమావేశం**



**నల్గొండ జులై 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రబీ 2023- 24 కు సంబంధించి మిగిలిపోయిన కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) లక్ష్యాన్ని వారంలోపు పూర్తిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా రైస్ మిల్లర్లతో కోరారు. గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై సమావేశం నిర్వహించారు. 2023- 24 రబీ సీఎంఆర్ కు సంభందించి ఇంకా 73 ఏ సి కే లు చెల్లించాల్సి ఉందని, అందువల్ల రైస్ మిల్లర్లు వారంరోజుల్లో చెల్లించడంతో పాటు, 2024- 25 రబి కి సంబంధించిన సిఎంఆర్ ను సైతం వేగవంతం చేయాలని ఆయన కోరారు. సీ ఎం ఆర్ చెల్లింపులో నిర్లక్ష్యం చేయవద్దని ,జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తే ఇబ్బంది ఉండదని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు మిల్లర్లు సి ఎం ఆర్ చెల్లించాలని కోరారు. పౌరసరఫరాల విభాగం డిప్యూటీ తహసిల్దారులు ప్రతిరోజు పర్యవేక్షించాలని చెప్పారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాస్, రైస్ మిల్లర్లు ,పౌర సరఫరాల శాఖ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిక్షయ్ శివిర్ వైద్య శిబిరం నిర్వహణ




**మునగాల జులై 03 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణం లో నిక్షయ్ శివిర్ క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు ను వైద్యాధికారి వినయ్ కుమార్ నిర్వహించారు.. ఆయన మాట్లాడుతూ వారానికి మించి దగ్గు దగ్గినప్పుడు కళ్ళే పడటం, చాతిలో నొప్పి, బరువు తగ్గడం రాత్రిపూట జ్వరం రావడం,ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేసి. స్థానిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేపించుకోవాలనీ తెలియజేశారు. క్షయ వ్యాధి సోకిన వారు 6నెలల మందులు వాడట ద్వారా పూర్తిగా నయమవుతుంది దీనినీ నిర్లక్ష్యం చేయడం ద్వారా ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని మరణించవచ్చు. ముందు జాగ్రత్తగా ప్రజలకు వ్యాధి పట్ల అవగాహన కల్పించి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ వ్యాధి శరీరంలో అన్ని అవయవాలకు వ్యాపిస్తుంది.. ముఖ్యంగా వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి, బిపి షుగర్, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ,వృద్ధుల కు ఈ వ్యాధి త్వరగా సోకుతుంది కాబట్టి పౌష్టికాహార లోపం లేకుండా చూసుకోవాలి. ప్రస్తుతం 12 మంది వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నాము. వైద్య శిబిరంలో జిల్లా కేంద్రం నుండి తీసుకొని వచ్చిన డిజిటల్ ఎక్స్ రే ద్వారా 100మందికి పరీక్షలు చేశాము. 38మంది నుండి కళ్ళే సేకరించి పరీక్షల కోసం జిల్లా కేంద్రం లాబరేటరికి పంపించాము. క్షయ వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం నుండి ఉచితంగా 6 నెలలు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్లు అందిస్తాము. ప్రజలు ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు..ఈనెల 8వ తారీకు మాధవరం లో ,10వ తారీకు నర్సింహులగూడెంలో వైద్య శిబిరాల ను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ సూపర్వైజర్ జయమ్మ , టీబి సూపర్వైజర్ సుభాషిని, టీబీ నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ, జిల్లా టీబీ కోఆర్డినేటర్ బడుగు ప్రసాద్, డి ఈ ఓ మాధవ్ ల్యాబ్ టెక్నీషియన్ ఫణిందర్, ఏఎన్ఎంలు బి పద్మ ,కె పద్మ, ఆశ వర్కర్లు రమణ,జ్యోతి, లక్ష్మి, నాగమ్మ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలి.

**అత్యవసర104 వెహికల్ అంబులెన్స్ ను ఇన్ఫ్రాస్ట్రక్చర్ ని ఏర్పాటు చేయాలి**

**ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి**



**మునగాల జులై 03 (ప్రజా జ్యోతి):-** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి ప్రభుత్వని డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత పజాతంత్ర మహిళా సమైక్య ఐద్వా ఆధ్వర్యంలో మునగాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అనేక సమస్యలు మా సర్వే దృష్టికి వచ్చినాయి అన్నారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ లేరని లేడీ మెడికల్ ఆఫీసర్ లేరని దోపి వాటర్ మెన్, ఎంఎన్ ఒ ఆఫీస్ సబర్డి నేట్ ఏఎన్ఎం ఇన్ఫ్రా స్ట్రక్చర్, అత్యవసర 104 అంబులెన్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలి. ఈ మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించి ప్రభుత్వా హాస్పటల్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అని అన్నారు ఈ ఐద్వా మండల అధ్యక్షురాలు బచ్చలకూర మంగమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## కల్తీపాల కలకలం



**భూదాన్ పోచంపల్లి, జూలై 03 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలొని కనుముక్కుల గ్రామంలో కల్తీపాలు తయారుచేయడంతో కలకలం రేపుతోంది. ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కుంభం రఘు అను వ్యక్తి స్థానిక గ్రామ రైతుల నుండి పాలను సేకరించి ధోల్పేర్ పాల పౌడర్ ఉపయోగించి అధిక పాలను తయారు చేయడం జరుగుతుంది. అలాగే పాలు ఎక్కువ సమయం నిల్వ ఉండుటకు పాలలో హైడ్రోజెన్ పేరాక్సిడె ను కలిపి, కల్తీ పాలను తయారు చేస్తుండగా పట్టుబడడం జరిగిందని కావున కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## నేడు ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేద్దాం.

**-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి**



**మునగాల జులై 03 (ప్రజా జ్యోతి):-** రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నేడు ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న గ్రామ పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశానికి మునగాల మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు హాజరై విజయవంతం చేయాలని మునగాల మండల అధ్యక్షులు జయపాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి మల్లికార్జున కర్గే ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు కావున సకాలంలో హాజరు కావాలి అన్నారు.

## బంగారు నగల దుకాణాన్ని ప్రారంభించిన ఎస్సై



**గరిడేపల్లి,జూలై 3 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన గరిడేపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన బంగారు నగల దుకాణాన్ని గురువారం ఎస్ఐ చలికంటి నరేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినదిన అభివృద్ధి చెందుతున్న గరిడేపల్లిలో బంగారు నగల దుకాణాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంబంధిత యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్,గుండు గురవయ్య,మాజీ సర్పంచ్ కాశయ్య, రామ్ సైదులు,బండ వెంకట నర్సిరెడ్డి పాస్టర్ సుధాకర్, దేవదానం, ప్రోప్రైటర్ మీసాల సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ అండ్ ఎంఎస్పి మండల కమిటీ ఎన్నిక

**గరిడేపల్లి,జూలై 03(ప్రజా జ్యోతి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం ఎమ్మార్పీఎస్ అండ్ ఎంఎస్పి మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కమిటీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మండల ఇంచార్జి చింత వినయ్ బాబు ఆధ్వర్యంలో పైడిమర్రి రామకోటయ్య ఫంక్షన్ హాల్ లో సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జి బచ్చల కూరి వెంకటేశ్వర్లు మాదిగ, విశిష్ట అతిథిగా ఎంఎస్పి ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 78 యేండ్ల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని,ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా మాదిగల వరకే పరిమితం కాకుండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. దేశవ్యాప్తంగా పీడిత వర్గాలను ఏకం చేద్దాం,అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు నడుద్దామన్నారు. జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైన ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి గ్రామంలో ఎగరాలని పిలుపునిచ్చారు.విద్యా, ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలన్నారు.మండల ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ లో అధ్యక్షుడిగా కొత్తపల్లి రవి మాదిగ ఉపాధ్యక్షులు దూర వినోద్, చిలక సైదా బాబు,చిటికెల రాహుల్,ప్రధాన కార్యదర్శి బి.సతీష్,సహాయ కార్యదర్శులు పోలె శ్రీకాంత్, మంద శేఖర్,కుర్రి బిక్షం,ప్రచార కార్యదర్శి కడప



వీరస్వామి, ఆలంపల్లి శేఖర్, అధికార ప్రతినిధి అభిషేక్,కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ఎంఎస్పి అధ్యక్షుడిగా పోలేపల్లి రాంబాబు,ప్రధాన కార్యదర్శి బుడిగ వెంకన్న, ఎం ఎస్ ఎఫ్ కమిటీ కన్వీనర్ గా పోలే ప్రేమ్ కుమార్,కో కన్వీనర్ రేవూరి నాగార్జున,అధికార ప్రతినిధిగా కొత్తపల్లి పవన్ ను ఎన్నుకున్నారు. ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడిగా బరిగెల విజయ్ మాదిగ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి మాదిగ, గరిడేపల్లి మండలం సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి కోఆర్డినేటర్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న,జిల్లా ప్రచార కార్యదర్శి మెలుగురి రాజు, మఠంపల్లి మండల ఇంచార్జ్ ఒగ్గు విశాఖ,పాలకీడు మండల ఇంచార్జ్ ఇంజమూరి మల్లయ్య, నేరేడుచర్ల మండల అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్, గరిడేపల్లి గ్రామాల నూతల అధ్యక్షులుగా ఎన్నికైన పిట్ట వెంకటేష్, రేవూరి సాయి కిరణ్, కుర్రి శివ, పోలే ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక ఎన్నికలు పెట్టండి

**ఈనెల 18న ఇందిరా పార్క్ లో సర్పంచుల ధర్నా**

**మంత్రి సీతక్కకు రాష్ట్ర సర్పంచ్ల సంఘం జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ వినతిపత్రం అందజేత**

**సంస్థాన్ నారాయణపురం,**



**జూలై 03, (ప్రజాజ్యోతి) :** మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కోరారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్కను తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్న గ్రామ సర్పంచుల బిల్లులు మాత్రం చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల కోసం ఇప్పటికే పలుమార్లు మంత్రి సీతక్కకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అయినా మరో మారు మంత్రిని కలిసి బిల్లును చెల్లించాలని కోరినట్లు యాదయ్య గౌడ్ తెలిపారు. గ్రామ సర్పంచులు గా ఐదేళ్లపాటు గ్రామాలకు అప్పులు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాల వల్లనే నేడు దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం లోని గ్రామపంచాయతీలకు అవార్డులు పేరు ప్రఖ్యాతులు వచ్చాయన్నారు. తాము మాత్రం అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమలాగే రానున్న సర్పంచులు కూడా అప్పులు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే వారి పరిస్థితి కూడా ఇలాగే మారుతుందని గుర్తు చేశారు. సర్పంచులుగా పనిచేసిన వారి కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి అన్నారు. కొందరు అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే సర్పంచులు చేసిన తప్పుగా ప్రభుత్వం భావించడం సరైనది కాదన్నారు. తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలలో స్పష్టంగా కనిపిస్తున్నాయని అవి ప్రజలకు ఉపయోగపడుతున్నాయని వివరించారు. తమకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల కోసం ఈనెల 18న ఇందిరా పార్క్ లోని ధర్నా చౌక్ లో ఒకరోజు ధర్నా చేసి ప్రభుత్వానికి నిరసన తెలుపనున్నట్లుగా యాదయ్య గౌడ్ వివరించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచ్ అందరికీ పెండింగ్ బిల్లులను చెల్లించాలని మంత్రి సీతక్కను కోరారు. ఈనెల 18న ఇందిరా పార్కులో సర్పంచుల ధర్నా సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న ఇందిరా పార్క్ లోని ధర్నా చౌక్ లో ఒకరోజు సర్పంచులంతా ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలుపనున్నట్లుగా సర్పంచుల సంఘం జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రకటించారు. ధర్నా చేయడానికి అనుమతుల కోసం సెంట్రల్ జోన్ డిజిపికి, చిక్కడపల్లి లోని దోమలగూడ పోలీస్ స్టేషన్ లలో వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో సుర్వి యాదయ్య గౌడ్ తో పాటు సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, సహాయ కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య, ఎల్లారెడ్డి, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**

సూర్యాపేట కలెక్టరేట్, జులై 03(ప్రజాజ్యోతి) :గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వనమహోత్సవం, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, రీఛార్జ్ స్ట్రక్చర్స్ ,స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్, శానిటేషన్, పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన 59.884 వేలు లక్ష్యాలను 18 శాఖలు సమన్వయంతో పనిచేసి ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా డి ఆర్ డి ఓ కు 28, 870 వెలు, మున్సిపల్ శాఖకు15, 532 వేలు, అటవీ శాఖకు 4,320వేలు, వ్యవసాయ శాఖకు 3,831వేలు,ఇరిగేషన్, సిఎడి శాఖలకు 2,578 వెలు కిరా కేటాయించడమైనదని వీటికి స్థలాల ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు ఉపాధి హామీ పథకం కింద ఎస్టిమేట్ జనరేట్ చేసి డి ఆర్ డి ఓ మొక్కలను పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గుర్తించిన ప్రాంతాలలో ఫిట్టింగ్ ప్లాంటేషన్ చేసి టీజీఎఫ్ ఎంఎస్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు ఎంపీడీవోలు హరితవనాలు అటవీ ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు,మండలాలలో మూడు విఐపి స్థలాలను సిద్ధం చేసుకుని ఉండాలని తెలిపారు.అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో స్థలాలు ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు నర్సరీల నుండి మొక్కలను గుర్తించిన ప్రాంతాల లో ఏ ప్రాంతానికి కేటాయించబడినవో మ్యాచింగ్ బ్యాటింగ్ ప్రక్రియ చేయాలని తెలిపారు రెవెన్యూ ప్లాంటేషన్లు మూడు అడుగుల పైన మొక్కలు నాటాలని తెలిపారు పాఠశాలలు మరియు వెల్ఫేర్ హాస్టల్లో మునగ కరివేపాకు ఉసిరి మారేడు వెలగ మొక్కలు నాటాలని కలెక్టర్ పేర్కొన్నారు ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు పల్లె ప్రకృతి వనాలలో ఉన్న గ్యాస్ లలో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఎక్సైజ్ శాఖ వారు 94 వేల మొక్కలు లక్ష్యం కాగా వీటి కొరకు 88 ఎకరాల సొసైటీ భూములను గుర్తించడం జరిగిందని, వీటిలో ఈత తాటి మొక్కలు నాటాలని,అన్ని శాఖల అధికారులు తమకు ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమం వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ స్వచ్ఛభారత్ గ్రామీణ కార్యక్రమ ప్రగతిపై మండలాల వారిగా సమీక్షించారు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో సంబంధించి ఆదేశాలు జారీ చేశారు. గ్రామలలో రహదారులు పరిశుభ్రత గా ఉంచాలని,సీజనల్ వ్యాధుల పట్ల చర్యలు తీసు కోవాలన్నారు. జాతీయ పంచాయతీ అవార్డులకు సంబంధించి తొమ్మిది థీమ్స్ గురించి వివరించడం జరిగింది,పంచాయతీ ఇండెక్స్ డిఎల్పిఓ నారాయణరెడ్డి పి పి టి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్ తెలంగాణ డి ఈ ఈ టి(డి ఈ ఈ టి) ప్లాట్ఫారం పరిశ్రమ సహకారం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగ ఆఫర్లను పొందటంలో సహాయపడుతుంది, డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ద్వారా అభ్యర్థులకు ఉద్యోగాలను సులభతరం చేసింది యువత ఉపాధి అవకాశాలు పొందటంలో సహాయపడుతుందని కావున మండల అధికారులు మండల సమావేశాలలో దీని గురించి తెలపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వీవి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిప్యూటీ సీఈఓ శిరీష, డిపిఓ యాదయ్య, డిఎల్పిఓ నారాయణరెడ్డి, సంబంధిత శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

# దాడిని ఖండిస్తూ... నల్ల బ్యాడ్జీలతో వ్యవసాయ మార్కెట్ ఉద్యోగులు, సిబ్బంది నిరసన...!



**మిర్యాలగూడరూరల్, జూలై 03,( ప్రజాజ్యోతి ):** మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ పై బుధవారం మార్కెట్ వైస్ చైర్మన్ దాడి చేయడాన్ని ఖండిస్తూ మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఉద్యోగులు, కార్మికులు నల్లబ్యాడ్జిలు ధరించి గురువారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులపై దాడులు జరగడం హేయమైన చర్య అని, ఇలాంటి మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల ని కోరారు. అదేవిధంగా కేంద్ర ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి, డైరెక్టర్ ను కలిసి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ టిఎన్జీఓల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ఉన్నత శ్రేణి కార్యదర్శి బి.వెంకటేశం , జిల్లా అధ్యక్షుడుబి.మధుబాబు, సూపర్ వైజర్లు శ్రీహరి, శ్రీకాంత్, సుజాత, రమ, ఉమా, ప్రవంతి, చెన్నా నాయక్, పురం రవి, నాగార్జునచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది





: ఎమ్మెల్యే వేముల వీరేశం
అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష
చిట్యాల మండలంను మాదకద్రవ్యాల రహిత మండలంగా తీర్చిదిద్దాలి
మండలంలో అన్ని చెరువులను నింపాలి

**చిట్యాల జూలై 03(ప్రజా జ్యోతి)బీ** ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధిపై ఆయా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు వారి శాఖల పరంగా చేస్తున్న కార్యక్రమాలను,ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు పై, అలాగే చేయాల్సిన పనులకి కావలసిన నిధులు వంటి వాటిపై వివరించారు.రివ్యూ లో భాగంగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ మండలంలోని చెరువులను ఎలా నింపుతారని అడిగిన ప్రశ్నకు ఇరిగేషన్ అధికారులుపిల్లాయి పల్లి కాలువ ద్వారా 25 చెరువులను,ధర్మారెడ్డి కాల్వ ద్వారా ఏడు చెరువులను ఉదయ సముద్రం ద్వారా 11 చెరువులను నింపడం జరిగింది అని తెలిపారు.మండలంలోని మిగతా చెరువులు నింపడానికి కావలసిన మార్గాలను చూడాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ అధికారులు వారు పనిచేస్తున్న ప్రాంతం పై అక్కడి సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.నామ మాత్రంగా పనిచేస్తూ పోతే శాఖల మీద పట్టు కోల్పోతారు ప్రజలకి సేవ చేయలేక పోతారని అన్నారు.వర్షాకాలం వస్తుంది కాబట్టి రోడ్లు మరమ్మతులు చేయాలంటే అక్కడి పరిస్థితి పై అవగాహన ఉండాలన్నారు.విద్య,వైద్యం,వ్యవసాయ శాఖల అధికారులు నిక్కచ్చిగా పనిచేయాలని అన్నారు.వర్షాభావ పరిస్థితుల్లో ఆరోగ్యశాఖ తో అనుసంధానం చేసుకుంటూ పంచాయతీ సెక్రెటరీ లు పాలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ అధికారులు ఆర్టికల్చర్ శాఖతో సమన్వయంతో చిరుధాన్యాలు, ఆర్గానిక్ పంటల వైపు రైతులు దృష్టిసారించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రైతులు పంటలకు రసాయనాలు ఎక్కువగా వాడకుండా కృత్రిమ ఎరువులు వాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో త్వరగా నిర్మాణం ప్రారంభించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఇల్లు ప్రారంభించక పోతే మంజూరైన ఇల్లు క్యాన్సిల్ అవుతుందని లబ్దిదారులకు వివరించాలని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామం పంచాయతీలు ఉత్తమ అవార్డులు అందుకున్నాయని ప్రస్తుతం కూడా గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్య, వైద్య శాఖల అధికారులు సమన్వయంతో పనితీరు మెరుగుపర్చుకోవాలని అన్నారు. రాజకీయమైన, ఉద్యోగమైన నిత్య విద్యార్థిగా ఉన్నప్పుడే పనితీరు మెరుగుపడుతుందన్నారు. పనిచేస్తున్న ప్రాంతంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాలు ప్రజలకి అందేలా కృషి చేయాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, సన్నబియ్యం వంటి పథకాలను అందజేస్తున్నాం. అవి పూర్తి స్థాయిలో అమలు అవ్వాలంటే ప్రభుత్వం ఉద్యోగులు సమన్వయం చేసుకుని పనిచేసినప్పుడే ఆది సాధ్యమవుతుందని తెలిపారు. మరొక సారి ప్రతి శాఖల మీద పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2047 వరకు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మొదటి స్థానంలో ఉంచాలనేది సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమని అన్నారు. ప్రభుత్వాలు మారుతుంటాయి కానీ ఉద్యోగులు ఎప్పటికప్పుడు వారు పనిచేస్తున్న ప్రాంతాలపై సమీక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,ఎమ్మార్వో జి కృష్ణ నాయక్,సిఐ కెట్టుగూరి నాగరాజు, ఎస్సై మామిడి రవికుమార్, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,ఎంపీఓ సత్యనారాయణ,పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ రవీందర్,ఏపీవో శ్రీలత, సిడిపిఓ లావణ్య, సూపర్వైజర్ సునీత,నాయకులు పొకల దేవదాస్,కాటం వెంకన్న,గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య,దుబ్బాక రజనీకాంత్, రెడ్డి, చెరుకుపల్లి శ్రీశైలం తదితరుల పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి పలువురి సస్పెండ్.




**మునగాల జూలై 03 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన బిట్టు వెంకటేశ్వర్లు అందే సాంబయ్యలను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు కీత రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిట్టు వెంకటేశ్వర్లు, అందే సాంబయ్య అనే వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున గ్రామ కార్యకర్తలు అందరూ కలిసి సమావేశమై వీరిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలియజేశారు.

## వేశ్య గృహంపై పోలీసుల దాడి... ఆరుగురు మహిళలు, ఇద్దరు విటుల అరెస్టు

**మిర్యాలగూడ, జూలై 03,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలం గూడూరు శివారులోని భగత్ సింగ్ నగర్ లో వేశ్య గృహంపై గురువారం రూరల్ పోలీసులు దాడి చేసి ఇద్దరు విటులు, 6 మంది మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. రవాణాశాఖ కార్యాలయం వెనకవైపు సక్కుబాయి అనే మహిళ ఇంటిలో కొందరు వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో సిబ్బందితో వెళ్లి తనిఖీ నిర్వహించగా, ఇద్దరు విటులు, ఆరుగురు మహిళలు పట్టుబడ్డరని వారి వద్ద 4 సెల్ ఫోన్లు, వెయ్యి రూపాయల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి
ఏఈఓ అన్వేష్



**అనంతగిరి, జూలై 3(ప్రజాజ్యోతి):** రైతులు అందరూ తమయొక్క పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తీసుకొని వచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ తెలిపారు అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో బుధవారం రోజున గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వలన కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన ఫసల్ భీమా యోజన పంటల భీమా పథకం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆయన తెలిపారు ఇట్టికార్యక్రమంలో రైతులు కొల్లు సుబ్బారావు, గద్దె రామారావు, నేరెళ్ల ముత్తారావు, బుర్రా సైదులు, రేపూరి శ్రీను, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, మలికంటి మట్టయ్య, చిప్పల కనకయ్య, మల్సూరు, బిక్షం, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**నాగారం జూలై 3 ప్రజా జ్యోతి.** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నాగరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష కాలంలో వర్షాలు పడడం వలన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉన్న నీటిలో దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయనీ అన్నారు.ముఖ్యంగా వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా వంటి వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉంది అని అన్నారు.ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళు ౢ కాచి వడబోసి త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎపిడమలజిస్ట్ డాక్టర్ సతీష్ గౌడ్ సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, ప్రిన్సిపాల్ చంద్రబాబు నాయుడు, డాక్టర్ శ్రావణ్ కుమార్, సూపర్ వైజర్ రామచంద్ర, లక్ష్మీ బాయి, సుమ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ సర్కార్, మంత్రులపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్




**చండూరు జూలై 3(ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా చండూర్ లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ప్రేస్ మీట్. పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు పాల్వాయి స్రవంతి, రెగట్టే మల్లికార్జున రెడ్డి, మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, తదితరులు. జగదీష్ రెడ్డి కామెంట్స్? కాంగ్రెస్ పాలన్లో ఒక్క రూపాయి అభివృద్ధి లేదు. కానీ వందలాది కేసులు పెడుతున్నారు. పోలీస్ శాఖ మాత్రమే పని చేస్తుంది.అనేక అక్రమ కేసులు పెడుతుంది. చండూర్ మున్సిపల్ చైర్మన్ ఇల్లు చిన్న కారణం తో కూల్చి వేశారు. ఇలా కేసులు పెట్టి భయపెట్టి ఓట్లు వేయించుకుందాం అనుకుంటున్నారు. కొత్త పనులు లేవు. జిల్లా మంత్రులు చేసింది ఏమి లేదు. బియర్ఎస్ పనులకే కొత్తగా బోర్డులు పెట్టుకుంటున్నారు. చేత్త మా టలు తప్ప చేసింది ఏమి లేదు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొత్తగా తెచ్చి వేసిన రోడ్డు లేదు. వ్యవసాయరంగం పూర్తిగా నిర్లక్ష్యం. తెలంగాణ వచ్చే నాటికీ నల్లగొండ అఖరు లో ఉంటే... కెసిఆర్ పాలనలో అగ్రస్థానం లో నిలిచింది. ఎరువులు, విత్తనాలపై రెగ్యులర్ రివ్యూ చేసాం. ఎక్కడ కొరత లేకుండా చేశా. కానీ మళ్ళీ కాంగ్రెస్ పాలన లో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా వస్తున్నాయి.నిన్న రివ్యూ మీటింగ్ లో వాళ్ళ ఎమ్మెల్యేలే అంటున్నారు. ఇదేం సమీక్షా అని. మంత్రులు మాత్రమే మాట్లాడితే మేం ఎందుకు అని ఎమ్మెల్యేలు అనుకుంటున్నారు. ఎమ్మెల్యేలు మాట్లాడకుంటే అవేం సమావేశాలు... కేవలం పోలీస్ శాఖ అక్రమ కేసులతో వేదిస్తూ... ప్రజలను పీడిస్తుంది. కొంత మంది ప్రజా ప్రతినిధులు పోలీసల నుంచి మామూళ్లు తీసుకోవడం దూరదుష్ట కరం. కోమటిరెడ్డి బ్రథర్స్ కొత్తగా చేసిందేమీ లేదు. మా పథకాలకే కొత్త బోర్డ్స్ పెట్టుకుంటున్నారు. మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అందుకు ఒక ఉదాహరణ. నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి ఉన్నట్లుండి 15, 20 రోజులు అడ్రస్ లేకుండా గాయబ్ అవుతున్నాడు. ఉత్తమ్ కు నీటి పారుదల, సివిల్ సప్లై శాఖ లపై అవగాహన లేదు. కృష్ణా నది తో పాటు గోదావరి జాలలను సైతం ఆంధ్రకు అప్ప జెపుతున్నారు. సీఎం, మంత్రులు కెసిఆర్ నూ తిట్టడంలోనే పోటి పడుతున్నారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టడం లేదు. కాంగ్రెస్ పాలన లో వ్యవసాయరంగం దివాళా కు వచ్చింది. మళ్ళీ బోర్లు వేయాల్సి వస్తుంది. వానాకాలం రైతు భరోసా ఇవ్వలేదు. ఇంకా 17 వేల కోట్లు ప్రభుత్వం బాకీ పడింది. సన్నవడ్ల బోనస్ బోగస్ అయింది. రుణమాఫీ అంతే అయింది. కొత్త ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. బిఆరెస్ ఇచ్చిన వాటికే నియామకాలు ఇచ్చారు. ఉద్యోగస్తుల ట్రాన్స్ఫర్ లకు డబ్బులు తీసుకుంటున్నారు. నల్లగొండ జిల్లాలో బిఆరెస్ నేతలపై, కార్యకర్తలపై అక్రమకేసులు పెడుతున్నారు. ఇలాంటి కేసులకు భయపడేది లేదు.. ఉద్యమం నుంచి వచ్చాము మేము.. ఇవి కొత్త కాదు మాకు. వీటిని ఎదుర్కొంటాము. భయపడేది లేదు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో దుర్మార్గం గా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో కాంగ్రెస్ దుర్మార్గలకు చెక్ పెట్టాలని ప్రజలకు పిలుపు నిస్తున్నాం. జిల్లా మాత్రులకు ఇప్పటికే ఉన్న ఇంచార్జి మంత్రి హొదాలు పీకేశారు. రానున్న కాలంలో ఈ మంత్రి పదవులు కూడా ఉంటాయో లేదో డౌట్ నే. ఇవ్వాళ చండూర్ లో జరుగుతున్న పనులన్నీ బిఆరెస్ సర్కార్ ఇచ్చిందే. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చందుకు మేము ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ పనులు మంజూరు ఇచ్చాము. మునుగోడులో ఇపుడు అక్కడక్కడా జరుగుతున్న పనులన్నీ కెసిఆర్ హయాంలోనివే. కమీషన్స్ కోసం పనులు అపుడు బిల్లులు ఆపడం కాంగ్రెస్ నేతలకే చెల్లింది.

## సల్ల దివ్య కు ఎల్ఓసి అందజేత



**చిట్యాల జూలై 03(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణానికి చెందిన సల్ల రాజు సోదరుని కూతురు సల్ల దివ్య అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతుంది.ఆమెది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం రెండు లక్షల యాభై వేల రూపాయలు ఎల్ఓసిని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ,కర్నాటి లింగస్వామి, బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, బెల్లి సత్తయ్య,కోనేటి కృష్ణ, కుక్కల మోహన్, దేశపాక రాజేష్, కొసనం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఈఓ

**ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై,బెల్టులను పంపిణీ చేసిన ఎంఈఓ**

**విద్యార్థుల సంఖ్య పెంచాలి**

**మండల విద్యాధికారి చత్రు నాయక్**



**గరిడేపల్లి,జూలై 3(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి చత్రు నాయక్ కోరారు.మండలంలోని కల్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సృజనాత్మకమైన గుణాత్మకమైన విద్య అందుతుందని,దీనిని తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సహకరించాలని కోరారు. దీనిలో భాగంగా ఆయన విద్యార్థులతో పలు రకాల విషయాలపై చర్చించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో కల్మలచెరువు గ్రామానికి చెందిన గుత్తికొండ కళింగ రెడ్డి ఆర్థిక చేయూత తో విద్యార్థులకు అవసరమైన టై, బెల్టులు పంపిణీ చేశారు. కళింగ రెడ్డి హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామంలోని పాఠశాలలో ప్రస్తుతం హెడ్మాస్టర్ గా పనిచేస్తున్నారని ఆయన స్వగ్రామం కల్మలచెరువు కావటంతో సొంత గ్రామాల్లోని పాఠశాలలో అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు దాతలు ప్రధానోపాధ్యాయులు పొగరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రవి, జగన్, నాగయ్య, విజయ కుమారి, పుష్పలత, సైదిరెడ్డి, జ్యోతి, సి ఆర్ పి అశోక్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి సైదులు, ఉపాధ్యాయులు రావుల రాంబాబు, సులువ శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మా పొలాల దారి కబ్జా అడ్డుకోండి

**జాయింట్ కలెక్టర్ కీ పిర్యాదు:**

**యాదాద్రి భువనగిరి జులై 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం, జమ్మాపురం గ్రామ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 552 లో ఉన్న రైతులు వందల సంవత్సరాలుగా రైతులు వినియోగిస్తున్న పొలాలకు వెళ్లే దారిని మూసివేస్తున్నారనే తెలుసుకొని అక్కడికి పెద్ద ఎత్తున రైతులు మా దారిని ముసివేయొద్దు అని అడ్డుకున్నారు.రైతుల వివరణ ప్రకారం, సర్వే నంబర్ 561లో భూమి కలిగి ఉన్న కిలారి మాధవరావు అనే వ్యక్తి దారిని ఫెన్సింగ్ ద్వారా మూసివేయాలని యత్నిస్తున్నాడు. ఆయన అంగబలం, ఆర్థికబలం కలిగిన వ్యక్తి కావడం వల్ల అధికారులను కూడా ప్రభావితం చేస్తూ తమకు అన్యాయం చేస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై రైతులు స్థానిక తహసీల్దార్‌కు, జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు



జారీ చేసినట్లు సమాచారం. రైతులు నష్టపోకుండా, తమ పొలాలకు వెళ్లేందుకు అవసరమైన మార్గాన్ని కల్పించేలా పాత బాటనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించినట్లు తెలుస్తోంది. రైతులు మాత్రం తాము ఉపయోగిస్తున్న పురాతన మార్గాన్ని ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలకోసం మూసివేయడం తగదని స్పష్టం చేస్తున్నారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## ఈ నెల 9 తలపెట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలి

**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వ రైతు , కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న తలపెట్టిన అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో... మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో వచ్చిన మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి , అధికారంలోకి వచ్చాక విస్మరించారని అన్నారు. నూతనంగా తీసుకొచ్చిన వ్యవసాయ పాలసీ లో కనీస మద్దతు ధర ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. అభివృద్ధి పేరిట వ్యవసాయ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి ఫజల్ భీమా యోజన పథకం రైతుల కంటే , కంపెనీలకే లబ్ధి జరుగుతుందని ఆరోపించారు. అమెరికా దేశంతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వల్ల... రైతులకు విఘాతం కలిగిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలని... అఖిల భారత సమ్మెలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## తగ్గేదే లేదు.. మీనాక్షి నటరాజన్‌కు తేల్చి చెప్పిన కొండా దంపతులు

**వరంగల్ :** వరంగల్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన అంతర్గత సంక్షోభంలో కొండా దంపతులు ఏ మాత్రం తగ్గాలని అనుకోవడం లేదు. కొండా దంపతులు కావాలా.. తాము కావాలో తేల్చుకోవాలని ఇతర నేతలు అల్టిమేటం జారీ చేయడంతో చివరికి మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు వారిద్దరిని పిలిచి మాట్లాడారు వివరణ తీసుకున్నారు. కొండా దంపతులు కూడా పదహారు పేజీల్లో వరంగల్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలపై, వారు చేస్తున్న వ్యవహారాలపై నివేదిక ఇచ్చారు. తర్వాత మీడియాతో మాట్లాడి తాము తగ్గేది లేదన్న సంకేతాలు ఇచ్చారు. తాను బలహీనవర్గాల ప్రతినిధినని ఎవరికీ భయపడబోనని కొండా మురళి స్పష్టం చేశారు. ఒకరిపై ఎప్పుడూ కామెంట్లు చేయమన్నారు. రేవంత్ రెడ్డి మరో పదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమని కొండా మురళి విధేయత చూపారు. మంత్రికి సంబంధం లేకుండా ఆలయ కమిటీలు వేస్తున్నారు. మంత్రికి తెలియకుండా పోస్టింగ్ లు ఇస్తున్నారు. కడియం శ్రీహరి అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. పని చేసే వాళ్లపై రాళ్లు వేస్తారు. మేం ప్రజలకోసం పని చేస్తున్నామన్నారు. తన కుమార్తె రాజకీయాన్ని కొండా సురేఖ సమర్థించారు. ఎవరి రాజకీయాలు వాళ్లవని తన కుమార్తె పరకాల నుంచి రాజకీయాలు చేయాలనుకుంటున్నారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను బతికించడమే కొండా మురళి ఉద్దేశం. రాహుల్ ను ప్రధాని చేయడం, రేవంత్ అన్నను పదేళ్లు సీఎంగా ఉండటం నా ఉద్దేశం. లోకల్ బాడీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో అన్ని కాంగ్రెస్ గెలిచేలా పని చేస్తామన్నారు. కొండా మురళికి ఎమ్మెల్సీ కి అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు. మీనాక్షి నటరాజన్ దగ్గర కూడా వారు ఏ మాత్రం తగ్గలేదు. ఇతర నేతలపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. దీంతో ఇతర నేతలు, కాంగ్రెస్ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం: కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

**సి.బెళగల్ :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కేడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సి.బెళగల్ గ్రామపంచాయతీ నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కి తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమాలను వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే వృద్ధాప్య పింఛన్లను వెయ్యి రూపాయలు పెంచి ప్రస్తుతం 4000 రూపాయలను అందిస్తుందని, వికలాంగుల పెన్షన్లను మూడువేల రూపాయలు పెంచి ప్రస్తుతం 6,000 రూపాయలు అందిస్తుందని తెలిపారు. అలాగే కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. అలాగే దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తుందని, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించ్చారని, నిరుద్యోగుల కొరకు డీఎస్సీ నియామకాలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో గుంతలు లేని రహదారులు నిర్మాణాలు కొరకు మండల వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కి బెళగల గ్రామస్తులు పోలకల్ నుండి కంపాడు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే సి బెళగల్ గ్రామంలో త్రాగునీటి సమస్యలు తీర్చాలని తెలిపారు. అలాగే ఈనెల చివరిలోపు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన దార్శనికతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పీర్ల దేవుళ్లను దర్శించుకున్నారు.

## చికెన్ సెంటర్లలో కలర్ వాడొద్దు

**- పసుపుని వాడాలి : కాసాల**



**చండూరు జూలై 3 (ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా ఏ పట్టణంలో చూసినా, ఏ పల్లెల్లో చూసిన చాలా మేరకు చికెన్ సెంటర్లలో కోడిని కోసి శుభ్రం చేసే క్రమంలో పసుపును వాడకుండా పసుపు లాంటి పచ్చటి కలరు వాడటం జరుగుతోందని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కెమికల్ తో కూడిన కలర్ వాడకుండా ప్రతి చికెన్ సెంటర్లో పసుపుని వాడాలని కలర్ వాడిన వారిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అలాగే చండూరు చుట్టుపక్కల కోళ్ల ఫారం లో రోగాలు తగిలిన కోళ్లను అతి తక్కువ ధరకు తీసుకొని ప్రజలకు హాని చేస్తున్నారు. సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు.

## శాంతి భద్రతల కోసమే కాటన్ సెర్చ్

**- కారు, ఆటో, మోటార్ సైకిల్, మద్యం స్వాధీనం**

**- డీసీపీ ఆకాంక్ష యాదవ్**



**చౌటుప్పల్, జూన్ 3 ( ప్రజా జ్యోతి )** శాంతి భద్రతల పరిరక్షణ కోసం కాటన్ సెర్చ్ నిర్వహించినట్లు యాదాద్రి భువనగిరి డీసీపీ ఆకాంక్ష యాదవ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి లో గురువారం సాయంత్రం కాటన్ సెర్చ్ ద్వారా ప్రతి ఇంటిని పోలీసులు తనిఖీలు నిర్వహించి ప్రజల యొక్క వివరాలను తెలుసుకున్నారు. వారికి సంబంధించిన వాహనాల పత్రాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, ఒక కారు , ఒక ఆటో, 20 బీర్లు,180 ఎంల్ 78 క్వాటర్లు, రాయల్ స్ట్రాంగ్ 375 ఎంల్ 2 సీసాల మద్యం ను పట్టుకున్నారు. సరైన పత్రాలు అందజేసి వాహనాలు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తిరుగుతూ అనుమానంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతి భద్రతల కోసం రాచకొండ సిపి ఆదేశాల మేరకు కాటన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిసీపీ, చౌటుప్పల్ ఏసిపి మధు సుధన్ రెడ్డి, చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్, పలువురు ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**గరిడేపల్లి,జూలై 3,(ప్రజా జ్యోతి):** మండల కేంద్రమైన గరిడేపల్లి, కల్మల్ చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు పి హెచ్ ఎన్, హెల్త్ సూపర్వైజర్ ఇతర సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్,ల్యాబ్ టెక్నీషియన్,ఫార్మసిస్ట్ లు అడిగి తెలుసుకున్నారు.ఫీల్డ్ లో ఉన్న అధికారులకు ఫోన్ చేసి తద్వారా సమాచారాన్ని తెలుసుకున్నారు.ఫీల్డ్ లో ఉన్న పీహెచ్ఎన్, హెల్త్ సూపర్వైజర్ ను ఈరోజు చేసిన కార్యక్రమాల పూర్తి వివరాలను తనకు అందించాలని ఆయన ఆదేశించారు.ఆరోగ్య కేంద్రంలో అధికారులు సిబ్బంది కచ్చితంగా విధులు నిర్వహించాలని, సమయపాలన పాటించాలని ఆయన ఆదేశించారు. అనంతరం రికార్డులను, ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు.మరో వారం రోజుల్లో మళ్లీ వస్తానని అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.